# అంతస్తాపము

ఛందోబద్ధపద్యాల సంపుటి

## ఎలనాగ



**ఎలనాగ :** అసలు పేరు డా॥ నాగరాజు సురేంద్ర. 1953లో కరీంనగర్ జిల్లాలోని ఎలగందులలో జననం. తల్లిదండ్రులు శ్రీమతి నాగరాజు రంగమ్మ, కీ.శే. నాగరాజు తిరుమలయ్య. హైస్కూలు వరకు స్వగ్రామంలో, ఆ తర్వాత ఎం.బి.బి.ఎస్. వరకు చదువు హైదరాబాదులో. 1980 నుంచి 1986 వరకు నైజీరియాలో ప్రభుత్వోద్యోగం. స్వదేశానికి తిరిగి వచ్చింతర్వాత 1989 నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో వివిధ జిల్లాల్లో వివిధ హోదాల్లో ఉద్యోగం. ఉద్యోగంలో వుంటూనే చిన్నపిల్లల వైద్యవిభాగంలో స్పెషలైజేషన్ చేసి ఆ తర్వాత సివిల్ సర్జన్‌గా, జిల్లా అధికారిగా పనిచేయటం విశేషం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ (A.P.V.V.P) కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిగా ఉద్యోగం. అదిలాబాదు జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా వున్నప్పుడు, సంగారెడ్డిలో జిల్లా స్థాయి అధికారిగా పనిచేసినప్పుడు పలు అవార్డులతోపాటు బంగారు పతకాలు లభించాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతూనే వుంది. సృజనాత్మక వ్యాసంగానికి సంబంధించి వస్తే హైస్కూలు రోజుల్లోనే కవితారచనకు శ్రీకారం చుట్టారు. ఆనాటి భారతి మొదలు నేటి పాలపిట్ట వరకు వివిధ పత్రికల్లో కవితలు, కథలు, వ్యాసాలు, పద్యాలు, సమీక్షలు, అనువాద రచనలు, ప్రామాణికపు పజిళ్ళు ప్రచురితమవుతున్నాయి. సోమర్సెట్ మామ్ రాసిన ఆంగ్ల నవలిక The Alien Corn కు చేసిన అనువాదం 'కలపుమొక్క' పేరుతో 2005లో వెలువడింది. ఆ తర్వాత 2009 సంవత్సరంలో 'వాగంకురాలు', 'పెన్మంటలు – కోకిలమ్మ పదాలు' 2010లో 'సజల నయనాల కోసం', 'మోర్సింగ్ మీద మాల్కోస్ రాగాన్ని' అనే కవితా సంపుటాలు అచ్చయ్యాయి. రాష్ట్రస్థాయి కవితల, పద్యాల పోటీల్లో కొన్ని బహుమతులు, పురస్కారాలు అందుకున్నారు. తెలుగు నుండి ఆంగ్లంలోకి చేసిన అనువాదాలు ప్రచురితమయ్యాయి. కవిత్వరచనలో కొత్తదనం కోసం ప్రయోగాలు చేయడం ఎలనాగ స్వభావం. కేవలం వచనకవిత్వం మాత్రమే రాయాలనుకోలేదు. ఛందోబద్ధ పద్యాలు రాస్తుంటారు అప్పుడప్పుడు. ఈ క్రమంలో విభిన్న అంశాల మీద రాసిన పద్యాలు ఇప్పుడు పుస్తకరూపంలో మీ ముందుకు వచ్చాయి.

# అంతస్తాపము

(ఛందోబద్ధ పద్యాల సంపుటి)

ఎలనాగ

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**ANTHASTAAPAMU**

by **ELANAAGA**

Email: elanaaga@gmail.com
Cell : 9866945424

© Poet

Cover design : Ramanajeevi

First Edition : April 2012

For Copies : Palapitta Books
16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
Phone: 27678430
palapittabooks@gmail.com

Printed at : Charita Impressions
Azamabad, Hyderabad
Ph. 040-27678411

Price : ₹ 50

# పద్య శ్రేణి


1. సుప్రలాపము ............ 13
2. హృద్విలాపము ............ 17
3. కశార్భటము ............ 19
4. పరితాప పరిణాహము ............ 21
5. ప్రాంజలి ............ 25
6. ఉద్ఘోషము ............ 27
7. అసురోత్త్రాసము ............ 29
8. అంతస్తాపము ............ 31
9. ఆహూతి ............ 33
10. నిబిడార్తి ............ 35
11. చపల ప్రకృతి ............ 37
12. వర్షానుగ్రహము ............ 39
13. మద్యోపద్రవము ............ 41
14. హింసోత్పాతము ............ 45
15. విదగ్ధ ఖేల ............ 49
16. వ్యతిక్రమ ఖేదము ............ 51
17. కవన స్వామ్యము ............ 53
18. అన్నా హజారే ............ 56
19. గజానన పరామర్శనము ............ 57
20. మా'కంద' మాధురి ............ 58
21. స్వరసౌఖ్యదాయిని ............ 59
22 కవనౌన్నత్యము ............ 61
23. క్రోధానర్థము ............ 63
24. శ్రీముఖ ప్రసక్తి ............ 64
25. వైజయంతిక ............ 66

# సుప్రలాపము

పలు దౌర్జన్యములూని పాశవికతా
ప్రస్థాన ప్రీత్యర్థమున్
కలువంజాలవు మానవీయ విలువల్
కాంక్షించు సన్మార్గమున్;
ఎలపాయమ్మననుగ్రతావిహిత నా
శేచ్ఛాగ్నినందిట్లు జీ
వుల నుగ్గాడుటనాపి అక్కటికతో
వ్యుత్థానమున్ వీడుమా!

ఒక విధ్వంసపు నీచకార్యమునిలన్
ఉన్మత్తతన్ సల్పి నీ
వకటా పావన సాధుజీవనుల చా
వంజేసి దర్పింతువో;
వికటమ్మై నలివెట్టగా నిజపరీ
వృత్తంపు విత్రాసమే
నికరాదాయము నీకు, దుర్జనులిలన్
నిగ్రాహమున్ పొందరే?

మానవ లోకమంతటిని
మంటలలో మసిజేయబూని కా
లూనెదవేల ఘోరదురి
తోగ్ర వినాశపు స్థావరమ్మునన్?
ఆ నెలవందె నీ తనువు
ఆహుతి నొందుట తథ్యమయ్యె! శో

కానలమందు జీవులను
ఆరడి జేయుటె నీకు శాపమౌ!

గౌతమ బుద్ధ దేవుడిట
గాయమునొందిన హంసమేనిపై
సైతము జూపె శ్రద్ధ నతి
శాంతముతో కరుణాంతరంగుడై;
భూతదయామృతమ్మునటు
భూతలమున్ గురిపించి పోయిరా
పాత దినాల చేతనను
పాశవికమ్ముగ ద్రుంచి వేతువా?!

నీ తలిదండ్రులేమొ అవ
నీతలమందున పుణ్యకర్మలన్
చేతువు నీవటంచు మృదు
శీత మనస్కుడవౌట గోరి ప్రా
భాతపు వెల్గురేకల వి
భాతము నిన్ వరియించనెంచ ఈ
ఘాతుక కర్మ బాధ్యతల
గైకొనదల్చితివేల బాలకా?

జీవితమన్ననేమి? ఒక
చేతననొందు ప్రయాసయే గదా!
కావున విద్యనొంది నువు
కారణజన్మునివోలె శ్రేష్ఠమౌ
భావనలన్ జనావళికి
పంచుచు జాతికి మంచి కూర్చి ఆ

శావహ జీవితాధ్వమున
ఆదృతినొందగ సాగిపోవలెన్.

కాని అదేమి చోద్యమొ ఎ
కాయెకి నేరపు లోకమందు వ్రే
ళ్లూనిన వృక్షమట్లు నువు
ఊహను ధ్వంసమునందె నిల్పి మా
లో నరమేధ భీతి నిడు
లోలకమివ్విధి యూగజేసి క్రో
ధానల కీలలన్ బహు వి
ధమ్ముల రేగెడునట్లు జేతువో?!

కరుణకు పాత్రులైన మమ
కార సుఖార్థుల ప్రాణముల్ గొనన్
తరలుచునంతరంగమున
తాల్మి హరించెడు ఊహ జేయుచున్
మరణము పట్ల ప్రీతి గొని
మారణహోమము జేయనెంచు నీ
దురితపుటూహలన్ విడుము,
దుఃఖమునీ ఇలనుండి ద్రోలగన్

ఏ పాపమెరుగని ఎందరో మనుజులన్
ఆక్రందనము సల్పునట్లు జేసి,
జాతీయతా భావజాలమ్మునొలయించు
భవన సంపదనెల్ల భంగపరచి,
ఆటంకవాదమ్ము నాదరింపని వారి
కుగ్రవాదపు బోధలుగ్గడించి,

బీభత్సమును పెంచ భీష్మించుకుని మర్త్య
లోకమున్ అల్లకల్లోల పరచి

ఈర్ష్యతోనేమి సాధింతువీవు తుదకు?
రాగమును ద్రుంచు పాపభారమును దక్క!
మత్సరము వీడి ఉత్కృష్ట మార్గమునకు
మరలిపొమ్మింక మాన్యుడౌ మనుజుడగుడు!

*(2009 రంజని- విశ్వనాథ పద్య కవితల పోటీల్లో ప్రత్యేక బహుమతి పొందినది.)*
*(జయంతి జనవరి- మార్చి 2010)*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1804**

* * *

Read other books of Elanaaga @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Elanaaga&id=677**